నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
సోమవారం | జనవరి 22, 2023 | www.navatelangana.com

కోల్‌బెల్ట్ కళాకారునికి సత్కారం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్



తెలంగాణ భాషా సాంస్కృతి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలుగు టెలివిజన్ రచయితల సంఘం పలువురు కళాకారులకు సంఘం నాయకులు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మందమర్రికి చెందిన నటుడు, కళాకారుడు, దర్శకుడు, యూట్యూబ్, షార్ట్ ఫిలిం డైరెక్టర్ అయిన కాసిపేట స్వామికి ప్రశంసా పత్రంతో సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాసిపేట స్వామి మాట్లాడుతూ నన్ను గుర్తించి ఈ ప్రశంస పత్రాన్ని అందజేసిన తెలంగాణ భాష సాంస్కృతి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు టెలివిజన్ రచయితల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో సంబరాలు

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని కిస్టాపూర్ గ్రామంలో ఆదివారం ఆ గ్రామ ప్రజలు హనుమాన్ భక్తులు డప్పు వాయిద్యాలతో సంబరాలు నిర్వహించారు. అయోధ్యలో సోమవారం రాముని విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేస్తున్న సందర్భంలో కిష్టాపూర్ గ్రామంలో హనుమాన్ ఆలయంలో సైతం ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని గ్రామస్థులు పులి శెట్టి శ్రీనివాస్ కొమురయ్య, బండారి స్వామి, సాగర్, తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని రామాలయంలో తిమ్మాపూర్ గ్రామంలోని గోదావరి సమీపాన నది ఒడ్డున ఉన్న శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో, ప్రత్యేక కార్యక్రమాలతో పాటు అన్నదానం కార్యక్రమాలు ఉంటాయని అయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు పూజారులు తెలిపారు.

పల్లెల్లో 'అధికారుల' పాలనే..?

- ఫిబ్రవరి 1తో ముగియనున్న సర్పంచ్‌ల గడువు
- పదవీ కాలాన్ని పొడిగించాలని ప్రథమ పౌరుల డిమాండ్
- రూ.లక్షల్లో బిల్లుల పెండింగ్‌లో ఉండటమే కారణం
- లోక్‌సభ తర్వాతే పంచాయతీ ఎన్నికల నిర్వహణ

పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలనే రానున్నట్లు తెలుస్తోంది. గడువులోపు పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడం.. ప్రస్తుత పంచాయతీ పాలకవర్గాల గడువు ఫిబ్రవరి 1వ తేదీతో ముగియనుండటంతో గ్రామాల్లో అధికారులనకే ప్రభుత్వం మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి దీనిపై ఎలాంటి నిర్ణయం వెలువడకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలనే ఉండే అవకాశం ఉందని అధికారవర్గాలు చెబుతున్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు మాత్రమే గడిచిపోవడం..పంచాయతీలకు ఎన్నికలు లేకపోవడంతో ఫిబ్రవరి 2వ తేదీ నుంచి గ్రామాలను అధికారులు పాలించనున్నారు. మరోపక్క తమ పదవీకాలాన్ని మరింత కాలం పొడిగించాలని..లక్షల్లో పెండింగ్ బిల్లులు పేరుకుపోయాయని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాదిరిగా సర్పంచ్‌లను పర్సన్ ఇన్‌ఛార్జీలుగా కొనసాగించాలని పట్టుబడుతున్నారు. ఇప్పటికే ఆయా మండలాల ఎంపీడీఓలకు వినతిపత్రాలు అందించడం ఆసక్తికరంగా మారుతోంది. పదవీ నుంచి దిగిపోయిన తర్వాత పెండింగ్ బిల్లుల పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, ఆదిలాబాద్ రూరల్



పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం. పల్లెలకు ప్రథమ పౌరులుగా భావించే వీరికి ఎనలేని ప్రాధాన్యం ఉంటుంది. ఊరిలో ఏదేని చిన్న అభివృద్ధి పని చేపట్టాలన్నా..వీరి అనుమతి తప్పనిసరి. ప్రస్తుతం అనేక మంది యువత సైతం సర్పంచ్‌ల పదవులపై ఆసక్తి పెంచుకుంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుత సర్పంచ్‌ల పదవీకాలం మరికొన్ని రోజుల్లో ముగియనుండటంతో వారిలో ఆందోళన రేకెత్తిస్తోంది. 2019 జనవరిలో పంచాయతీలకు ఎన్నికలు జరగ్గా..వచ్చే నెల ఫిబ్రవరి 1వ తేదీతో వారి ఐదేండ్ల పదవీకాలం ముగియనుంది. కానీ గ్రామాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఒక్కొక్కరి బిల్లులు రూ.లక్షల్లో పేరుకుపోవడంతో పదవి నుంచి దిగిపోయిన తర్వాత వస్తాయా..రావా అనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క 2019 నుంచి 2021 వరకు రెండేండ్ల వరకు కరోనా ప్రభావం ఉండటంతో రెండేండ్ల పాటు ఎలాంటి పనులు చేపట్టడానికి వీలులేకుండా పోయింది. 2022 నుంచి పనులు వేగం పెంచుకోవడంతో గ్రామాల్లో పల్లె ప్రగతి పేరిట వైకుంఠదామాలు, స్మశానవాటికలు, డంపింగ్‌యార్డులు, సీసీరోడ్లు, మురికికాల్వలు, మొక్కల పెంపకం తదితర అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రభుత్వం నుంచి ఎలాగైనా నిధులు వస్తాయనే భరోసాతో పాటు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల ఒత్తిళ్ల మేరకు ఇతరుల వద్ద నుంచి అప్పులు తీసుకొచ్చి సొంత డబ్బులతో పనులు పూర్తిచేశారు. కానీ పదవీకాలం దగ్గరపడుతున్నా వారు చేసిన పనులకు బిల్లులు విడుదల కావడం లేదు. ఒక్కో సర్పంచ్‌కు రూ.5లక్షల నుంచి రూ.15లక్షల వరకు రావాల్సి ఉందని తెలుస్తోంది.

పదవీకాలం పొడిగించాలి..!

ఉమ్మడి జిల్లాలో 1509 గ్రామ పంచాయతీలు ఉండగా ఆదిలాబాద్ జిల్లాలో 468, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 335, నిర్మల్‌లో 396, మంచిర్యాల జిల్లాలో 310 గ్రామ పంచాయతీలు ఉండగా వీటిలో వివిధ కారణాలతో కొన్ని పంచాయతీలకు ఎన్నికలు జరగలేదు. వీటిని మినహాయిస్తే అన్ని పంచాయతీలకు సర్పంచ్‌లు ఉన్నారు. ప్రస్తుతం వీరి పదవీకాలం మరో పది రోజుల్లో ముగిసిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో తమ పదవి పోయిన తర్వాత పరిస్థితి ఏంటనే ప్రశ్నలు వారిలో ఉదయిస్తున్నాయి. దీంతో ఉమ్మడి జిల్లాలో పలు చోట్ల తమ పదవీకాలాన్ని మరింత కాలం పొడిగించాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. 1996లో పర్సన్ ఇన్‌ఛార్జీలుగా సర్పంచ్‌లను రెండేండ్ల పాటు నియమించారని గుర్తుచేస్తున్నారు. ఇప్పుడు కూడా పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో పర్సన్ ఇన్‌ఛార్జీలుగా నియమించే సౌలభ్యం ఉంటుందని వారు చెబుతున్నారు. కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడటం లేదు. మరో పది రోజుల వరకు సమయం ఉండటంతో ఈ లోపు ఏదైనా నిర్ణయం వస్తుందా..లేదంటే ప్రత్యేక అధికారుల పాలనకే ప్రభుత్వం మొగ్గుచూపుతుందా అనేది వెల్లడికావాల్సి ఉంది.

లోక్‌సభ ఎన్నికల తర్వాతే..!

వచ్చే నెల ఫిబ్రవరి 1వ తేదీతో ప్రస్తుత పాలకవర్గాల గడువు ముగిసిపోవడంతో ఈలోపు ఎన్నికల సంఘం పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. కానీ కొత్త ప్రభుత్వం ఏర్పడి కొన్ని రోజులే అవుతుండటం..లోక్‌సభ ఎన్నికలు కూడా దగ్గర పడుతుండటం కారణంగా పంచాయతీ ఎన్నికలను వాయిదా వేసినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పటికే పంచాయతీ పోరుకు సమయం మించిపోవడంతో పల్లెల్లో అధికారుల పాలనే ఉండనున్నట్లు తెలుస్తోంది. మరోపక్క లోక్‌సభ ఎన్నికల వాతావరణం సమీపిస్తుండటంతో అందరి దృష్టి వీటిపైనే ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పనుల్లో తలమునకలై ఉంది. తాజాగా ఆయా శాఖల అధికారులు, పార్టీల నాయకులతో సమావేశాల నిర్వహణకు కసరత్తు చేస్తున్నారు. దీంతో వీటి పరిణామాలను పరిశీలిస్తే..లోక్‌సభ ఎన్నికల తర్వాతే పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.

అప్పులు తీసుకొచ్చి ఖర్చు చేశాం

లక్ష్మణ్, లింగుగూడ సర్పంచ్



గ్రామంలో ప్రభుత్వం నుంచి మంజూరైన వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టాం. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం మూలంగా అప్పులు తీసుకొచ్చి పనులు పూర్తిచేయాల్సి వచ్చింది. ప్రస్తుతం ఐటీడీఏ నుంచి రూ.10లక్షలు, గ్రావెల్‌కు సంబంధించి మరో రూ.1.45లక్షల వరకు బిల్లులు రావాల్సి ఉంది. పదవీకాలం ముగిసిపోవడంతో బిల్లుల జారీపై ఆందోళన ఉంది. పదవీకాలాన్ని పొడిగిస్తే బాగుంటుంది.

పదవీకాలం పొడిగించాలి

భూమన్న, అంకోలి సర్పంచ్



ప్రభుత్వం సర్పంచ్‌ల పదవీకాలాన్ని మరింత కాలం పొడిగించాలి. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు ఇంకా విడుదల కాలేదు. సకాలంలో రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మరోపక్క గతంలో పర్సన్ ఇన్‌ఛార్జీలుగా రెండేండ్ల పాటు పదవీకాలం పొడిగించారు. ఇప్పుడు కూడా అదే మాదిరి పదవీకాలం పొడిగించాలి.

ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



నవతెలంగాణ-జన్నారం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి అభ్యసించిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 1999-2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి, వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజులను గత స్మృతులను నెమరు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైనవని మనోభావాలను వ్యక్తపరిచారు. తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే వారికి అందరూ కలిసికట్టుగా ఆర్థిక సహాయం అందిస్తామని, అలానే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. 25 సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలలో తమ తోటి విద్యార్థులను విద్యా బోధనలు చేసిన, ఉపాధ్యాయులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం కిషన్, పాపేశ్వర శర్మ, గంగన్న, మధుసూదన్, శకుంతల, రజిని, సరళ, అంజితరావు, లక్ష్మణ్, విజయ్ కుమార్, రాజమౌళిలతో పాటు పూర్వ విద్యార్థులు, ఎండీ అలీమ్, పర్ల శంకర్, బచ్చలి కృష్ణ, పొరల్ల సురేష్, శీల మహేష్, కాసం సంతోష్, రమేష్, మహేష్, రాజ్ కుమార్, సురేష్ పాల్గొన్నారు.

జై భీమ్ సైనిక్ దళ్ అడహాక్ కమిటీలు



నవతెలంగాణ-జైపూర్

జైపూర్, భీమారం మండలాలకు సంబంధించి జై భీమ్ సైనిక్ అడహాక్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గజెల్లీ లక్ష్మణ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రోళ్ల నర్సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం జైపూర్, భీమారం మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో మండల అడహాక్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. జై భీమ్ సైనిక్ దళ్ వ్యవస్థాపకులు డాక్టర్ అద్దంకి దయాకర్ నాయకత్వంలో రాష్ట్ర కన్వీనర్ ఆసాది పురుషోత్తం, ఎర్రోళ్ల నరేష్ ఆధ్వర్యంలో మండల అడహాక్ కమిటీ కన్వీనర్‌గా భోజనపు పరమేశ్వర్, కోకన్వీనర్ మాస్ శివకుమార్, సభ్యులుగా కాపారపు రవి, బొజ్జ మల్లేష్, బోడ లక్ష్మణ్ ఎన్నికయ్యారు.

భీమారం మండల కమిటీ

భీమారం మండలానికి సంబంధించి జై భీమ్ సైనిక్ దళ్ అధ్యక్షులుగా దాసరి ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా చెవుల మహేందర్, కోశాధికారిగా చింతల కొమురయ్య, గౌరవ అధ్యక్షులుగా అయిత మధునయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో జిల్లా నాయకులతో పాటు జైపూర్ మండల అధ్యక్షులు శీలం వెంకటేశం భీమారం మండలానికి సంబంధించి నాయకులు చింతల శ్రీనివాస్, భూపెల్లి రాజయ్య, సుర మల్ల లచ్చయ్య, సొక్కుల అశోక్, సోక్కుల బూదయ్య, కందుగుల రమేష్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రధానమైనది

నవతెలంగాణ-తాండూర్

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రధానమైనదని 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కు కలిగి ఉండాలని డిప్యూటీ తహసిల్దార్ ప్రసాద్ తెలిపారు. ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమములో భాగంగా అక్షరాస్యత శాతం తక్కువగా ఉన్న గిరిజన గ్రామాలైన నర్సాపూర్, హసాల్మడ, బీర్సాయిగూడ గ్రామాలలో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గిరిజనులకు ఓటు హక్కు, దాని ప్రాధాన్యత తెలుపుతూ 18 ఏండ్లు నిండిన యువతీ, యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు హక్కు ద్వారా ఎన్నికలలో పోటీ చేసే అధికారం లభిస్తుందన్నారు. ప్రజలు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆయనతో రెవెన్యూ సిబ్బంది అజయ్, తిరుపతి ఆయా గ్రామాలకు చెందిన బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

అమ్మ ఒడి అన్నదానం విజయవంతం

నవతెలంగాణ-తాండూర్

అమ్మ ఒడి ఎన్‌జీఓ టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం విజయవంతం అయింది. తోడే వంశీకృష్ణ జ్ఞాపకార్థంగా వాణినికేతన్ హైస్కూల్ 10వ తరగతి 2002-2003 స్నేహితుల సహకారంతో మహా అన్నదానం చేయడం జరిగింది. బెల్లంపల్లి పట్టణంలో కాంట చౌరస్తాలో పల్లేటూరి బస్టాండ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూలీలకు, బాటసారులకు, సుమారు 280 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల, మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 231వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు నగేష్, ఉపాధ్యాయులు మేరుగు రామకృష్ణ యాదవ్, మేరుగు విజయ్ కుమార్, గుండా ప్రశాంత్, చిలుక క్రాంతి కుమార్, ప్రవీణ్ కుమార్, అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, అమూల్య, కీర్తి కల్పన, యూసుఫ్, చెందుపట్ల లింగమూర్తి, రామగిరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీసీ జనగణన వెంటనే చేపట్టాలి

నవతెలంగాణ-హాజీపూర్



బీసీ జనగణన, చట్టసభల్లో బీసీ వాటా బిల్లు తీసుకొచ్చే సద్బుద్ధిని ప్రధాని నరేంద్ర మోడీకి కలిగించాలని మంచిర్యాల జిల్లా బీసీ ఐక్యవేదిక నాయకులు ప్రార్థనలు చేశారు. హిందూ బీసీ మహాసభ, తెలంగాణా బీసీ ఐక్య వేదిక పిలుపుమేరకు మంచిర్యాల కట్ట పోచమ్మ గుడిలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. బీసీ జనాభా లెక్కలు సేకరిస్తామని హామీ ఇచ్చిన మోడి ప్రభుత్వం అగ్రవర్ణాల ఒత్తిళ్లకు తలొగ్గి నేడు వెనక్కు తగ్గిందని ఆరోపించారు. బీసీల జనాభా లెక్కలు తేలితేనే రిజర్వేషన్లు, చట్టసభల్లో వాటా ఇతర సంక్షేమ ఫలాలు బీసీ ప్రజలకు న్యాయంగా దక్కుతాయని పేర్కొన్నారు. జనాభా లెక్కల్లో కోళ్లు, మేకలు, పందుల లెక్కలు చేస్తున్న ప్రభుత్వాలు బీసీలను పట్టించుకోకపోవడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెజార్టీ హిందువులైన బీసీలకు సమన్యాయం చేసే పాలకులనే దేవతలు మెచ్చుకుంటారన్న సత్యాన్ని కేంద్ర పాలకులు గుర్తించాలని అన్నారు. జనాభాలో పది శాతం ఉన్న అగ్రవర్ణాల స్వార్థ ప్రయోజనాల కోసం మెజార్టీ వర్గాలైన బీసీలకు న్యాయమైన హక్కులను కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు. న్యాయమైన హక్కుల సాధన కోసం ఉద్యమస్తున్న బీసీ బిడ్డలకు నిజమైన పోరాట స్ఫూర్తి ప్రదాతలు పోచమ్మ మైసమ్మ సమ్మక్క సారలమ్మలేనని పేర్కొన్నారు. బీసీ హితం కోరేవారికే అధికార పీఠంపై కూర్చునే హక్కు ఉన్నదని హెచ్చరిస్తూ బీసీ బిడ్డలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్, సీనియర్ బీసీ నాయకులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, అఖిల గాండ్ల తెలికుల సంఘం జిల్లా అధ్యక్షుడు బుద్ధి చంద్రమౌళి, కురుమ సంఘం జిల్లా నాయకులు సమ్ము రాజన్న, రాజు, తిరుపతి పాల్గొన్నారు.

బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



తాండూర్ : సామాన్య ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్ అనిల్ దేశ్‌ముఖ్ అన్నారు. తాండూర్‌లో భారత వికసిత సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా తాండూరు గ్రామపంచాయతీలో కేంద్ర ప్రభుత్వం బ్యాంకు ద్వారా ఖాతాదారులకు అందించే పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు తక్కువ ప్రీమియంతో సాధారణ ప్రమాద బీమా సౌకర్యాలను అందిస్తుందని తెలిపారు. ప్రజలు బీమా సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్ కుమార్, జడ్పీటీసీ బానయ్య, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తపాస్, యూనియన్ బ్యాంక్ సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-లక్షెట్టిపేట

తెలంగాణ సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలోని అన్ని గురుకులలో టీఎస్‌ఆర్‌డబ్ల్యూ, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, టిమ్రిస్ తదితర గురుకులల్లో 5వ తరగతిలో ప్రవేశలకు దరఖాస్తు చేసుకోవాలని గురుకుల రీజనల్ కోఆర్డినేటర్ కొప్పుల స్వరూపా రాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024-2025 సంవత్సరానికి గాను 5వ తరగతి లో ప్రవేశల కొరకు చివరి గడువు తేది ఈ నెల 23 కాగ ఇంకా ఇదివరకు దరఖాస్తు చేసుకొని అభ్యర్థులు ఎవరైనా ఉంటే వెంటనే తమ ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. టీజీటీడబ్ల్యూ.గురుకులం.తెలంగాణ.గవర్నర్.ఇన్‌ను సంప్రదించాలని సూచించారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా మహీధర్‌గౌడ్

నవతెలంగాణ-తాండూర్

భారతీయ జనతా పార్టీ తాండూర్ మండల అధ్యక్షునిగా రామగౌని మహీధర్ గౌడ్‌ను అధిష్టానం తిరిగి నియమించింది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో ఎమ్మెల్యే అభ్యర్థి స్థానిక నాయకుల వ్యవహార శైలి నచ్చని మహేందర్ బీఆర్‌ఎస్‌లో చేరారు. మండలంలో బీజేపీలో కీలక పాత్ర వహించిన మహేందర్‌గౌడ్ అధిష్టానం తిరిగి మండల అధ్యక్షునిగా నియమించింది. పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ కోకన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీష్ జైన్ పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

లక్షెట్టిపేట : బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘునాథ్‌కు అధిష్టానం రెండవసారి మంచిర్యాల జిల్లా అధ్యక్ష పదవిని ప్రకటించిన సందర్భంగా వారికి లక్షెటిపేట బీజేపీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ కార్యకర్తలు స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నరు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హరీ గోపాల్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్పష్టమైన ఓటరు జాబితా తయారు చేయాలి

- ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి బి.భారతి లక్పతి నాయక్



నవతెలంగాణ-నస్పూర్

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 8వ తేదీ వరకు చేపట్టనున్న ఫొటో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2024లో భాగంగా ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు బి.భారతి లక్పతి నాయక్ అన్నారు. ఆదివారం మంచిర్యాలలోని కలెక్టర్ కార్యాలయంలో మంచిర్యాల, ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు బదావత్ సంతోష్, రాహుల్ రాజ్, హేమంత్ బొర్కడే, ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్లు బి.రాహుల్, దీపక్ తివారి, ఫైజన్ అహ్మద్‌లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, ఈ క్రమంలో అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు వినియోగించుకునే విధంగా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పని చేసి స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. 18, 19 సంవత్సరాలు వయస్సు ఉన్న ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 22వ తేదీ వరకు ముసాయిదా జాబితా స్వీకరించిన అభ్యంతరాలు ఫిర్యాదులను ఫిబ్రవరి 2వ తేదీన పరిష్కరించి, 6వ తేదీన పారామీటర్లు పరిశీలించి తుది జాబితా ప్రచురించేందుకు ఎన్నికల సంఘం అనుమతి పొంది పూర్తి వివరాలతో జాబితా రూపొందించడం జరుతుందని, 8వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందనని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రంలో 1 వేయి 500 మంది ఓటర్లు ఉండటంతో పాటు ఒక కుటుంబానికి చెందిన వారందరు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్లు అధికారులకు సహకరించాలని తెలిపారు. రాబోవు పార్లమెంట్, మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, ఓటరు నమోదు, జాబితాలో సవరణలు, మార్పులు, తొలగింపులకు దరఖాస్తులు చేసుకునేందుకు నిర్వహిస్తున్న పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వమించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి. రాములు, చెన్నూర్ ప్రత్యేక సబ్-కలెక్టర్ సిడాం దత్తు, జిల్లా అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

జిల్లాలోని నస్పూర్ గల ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 335, 336, 337, 338 పోలింగ్ కేంద్రాలు, మందమర్రి మండలం కోటేశ్వరరావుపల్లెలో ఏర్పాటు చేసిన 4, 5, తిమ్మాపూర్ ఏర్పాటు చేసిన 2 పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములుతో కలిసి పరిశీలించారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
సోమవారం | జనవరి 22, 2024 | www.navatelangana.com

విజేతలకు బహుమతుల అందజేత

నవతెలంగాణ-కడెం

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని అంబారిపేట్ గ్రామంలో సర్పంచ్ కొప్పుల లక్ష్మీలచ్చన్న, అంబారిపేట్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా ఆదివారం ఫైనల్ మ్యాచ్ జన్నారం, అంబారిపేట్ క్రికెట్ టీం మధ్య జరగగా ఫైనల్ మ్యాచ్‌లో ప్రథమ విజేతగా జన్నారం క్రికెట్ టీం నిలువగా, ద్వితీయ విజేతగా అంబారిపేట్ క్రికెట్ టీం గెలుపొందింది. విజేతలకు సర్పంచ్ శుభాకాంక్షలు తెలియజేసి, ప్రథమ విజేతలకు రూ.13వేల నగదు బహుమతిని, ద్వితీయ బహుమతి రూ.7వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మేనేజ్‌మెంట్ చంటి, అంబారిపేట్ మాజీ ఎంపీటీసీ ముత్తినేని తిరుపతి, నూల్గొండ సత్తన్న, రెంటం శ్రీనివాస్, మల్యాల స్వామి, బైరి రవి, నరేందుల ప్రసాద్, కొప్పుల శ్రీనివాస్, సదువుల రాజేష్, మల్యాల వేణు, రవి, రాజు, జగన్‌చారి, ఉదయ్, కొమ్ము రమేష్, క్రికెట్ సభ్యులు పాల్గొన్నారు.



నారాయణబాబా వాల్ పోస్టర్‌ల విడుదల

నవతెలంగాణ-తలమడుగు

సంత్ సద్గురు నారాయణ బాబా 28వ అఖండ హరినామ యజ్ఞోత్సవ పోస్టర్లను ఆదివారం భరంపూర్ గ్రామంలో గ్రామ పెద్ద ముడుపు భూమారెడ్డి చేతుల మీదుగా పోస్టర్‌లను ఆవిష్కరించారు. జనవరి 24 తేదీ నుంచి 25వ తేదీ వరకు యజ్ఞ మహోత్సవంతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి కోలాటం భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భూమారెడ్డి తెలిపారు. నారాయణ బాబా మంచికి మారుపేరుగా ఎంతోమంది భక్తులను చెడు మార్గాన్ని విడిచి సమాజానికి మేలు చేసే మార్గాన్ని చూపించిన గొప్ప వ్యక్తి నారాయణ బాబా అని తెలిపారు. కార్యక్రమంలో నారాయణ బాబా సంస్థాన్ అధ్యక్షులు జాదవ్ కిషన్, బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్, గ్రామస్తులు కేదరీశ్వర్‌రెడ్డి, న్యాయవాది సత్యనారాయణ, నరేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.



లెనిన్ స్ఫూర్తితో ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్


ఆదిలాబాద్‌లో..


నిర్మల్‌లో..

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రపంచ విప్లవకారుడు లెనిన్ శత వర్ధంతిని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవనంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్దిష్ట పరిస్థితులకు, నిర్దిష్టంగా మార్క్సిజాన్ని అన్వయించి, 1917లో రష్యాలో కార్మికవర్గ రాజ్యాన్ని స్థాపించి ప్రపంచానికి కొత్త లోకాన్ని పరిచయం చేసిన విప్లవకారుడు లెనిన్ అన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ శాశ్వతం కాదని దానికన్నా మెరుగైన మరో వ్యవస్థ ఒకటుందని అదే సోషలిజమని నిరూపించిన మహా నేత లెనిన్ అని కొనియాడారు. అప్పటి వరకు మనదేశంతో పాటు అనేక వలసదేశాలు సామ్రాజ్యవాదుల చేతిలో నలిగిపోతుంటే, రష్యా విప్లవం వలస దేశాలు స్వాతంత్య్రం కోసం పోరాడేలా ఊతం ఇచ్చిందన్నారు. ఫలితంగా అనేక దేశాలు పోరాడి స్వాతంత్య్రం సంపాదించుకున్నాయన్నారు. చైనా, క్యూబా, వియాత్నం, ఉరుగ్వే, ఉత్తర కొరియా లాంటి దేశాల్లో విప్లవాలకు దారితీసి కార్మికవర్గం అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రపంచానికి లెనిన్ ఒక కొత్త మార్గాన్ని చూపారని అన్నారు.

లెనిన్ వేసిన బీజాలే మనకు రష్యాకు సంబంధాలు..

మనదేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఉక్కు పరిశ్రమకు సహకరించారని ఆయన వేసిన బీజాలే ప్రస్తుతం మనదేశానికీ, రష్యాకు కొనసాగుతున్న సత్సంబందాలని అన్నారు. దేశంలో పెట్టుబడి దారి వ్యవస్థ పూర్తిగా తన స్వార్థం చూసుకుంటుందన్నారు. అది ప్రజల బాగోగులు ఏమాత్రం పట్టించు కోవడం లేదని సంపద అంతా కొంతమంది దగ్గర పోగుబడుతుందని ఫలితంగా పేదరికం పెరుగుతుందన్నారు. కార్మిక వర్గానికి కనీసవేతనాలు అమలు కావడంలేదన్నారు. రైతాంగం దివాలా తీస్తుందని అందుకే పెట్టుబడి దారీ వ్యవస్థను మార్చి దాని స్థానంలో సోషలిస్టు వ్యవస్థను స్థాపించడమే పేదరిక నిర్మూలనకు అసలు పరిష్కారమని అన్నారు. ఈ లక్ష్యం కోసం పార్టీ శ్రేణులు, కార్మికవర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వర్గసభ్యులు లంక రాఘవులు, అన్నమొల్ల కిరణ్, పూసం సచిన్, సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, ఆర్.సురేందర్, మంజుల, నాయకులు అగ్గిమల్ల స్వామి, వండుగ పొచ్చన్న పాల్గొన్నారు.

నిర్మల్ : సామ్రాజ్యవాదం, మతోన్మాదం, పెట్టుబడి దారి విధానానికి వ్యతిరేకంగా ఉద్యమాలకు ప్రజలు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు ఎం.అడివయ్య, జిల్లా కార్యదర్శి గౌతమ్‌కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో సీపీఐ(ఎం) నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లెనిన్ శత వర్ధంతి సభ నిర్వహించారు. లెనిన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ మానవాళి విముక్తికి మహోన్నత సిద్ధాంతాన్ని మార్క్స్, ఏంగెల్స్‌లు అందిస్తే, దానికి ముందుకు తీసుకెళ్లి అమలు చేసిన గొప్ప వ్యక్తి లెనిన్ అని అన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి సామ్యవాద కలను సాకారం చేసిన ఘనత లెనిన్‌కు దక్కుతుందని అన్నారు. ఆయన బతికింది యాభై నాలుగేండ్లే అయినా వందేళ్ల తర్వాత కూడా ఆయన అందించిన విప్లవ స్ఫూర్తి నేటికీ కొనసాగుతుందని అన్నారు. ప్రపంచంలోనే తొలి సోషలిస్టు వ్యవస్థ ఆవిర్భావం రష్యాలో లెనిన్ నాయకత్వంలో జరిగిందన్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలలో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలు సంక్షోభంలోకి పోతున్నాయని అన్నారు. మహిళలు, కార్మికులు, రైతాంగా సమస్యలను లోతుగా అధ్యయనం చేశారని అన్నారు. దేశంలో మతోన్మాద బీజేపీ ప్రజల మధ్య చిలికలు పెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగసంస్థలను ప్రయివేట్ వ్యక్తులకు అమ్మివేస్తుందని అన్నారు. రాజ్యాంగ లౌకిక విలువలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు శంభు, పట్టణ కార్యదర్శి ఫసియుద్దీన్, నాయకులు పోశెట్టి, పట్టణ శాఖ కార్యదర్శులు నైతం భీమ్‌రావు, షెక్ అతిక్, షెక్ షబ్బీర్, ముంతాజ్ బేగం పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : కమ్యూనిస్టు యోధులు ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా కార్మిక వర్గ నియంతృత్వంతో రష్యాలో విప్లవాన్ని సాధించి కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించిన లెనిన్ 100వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రష్యాలో కార్మిక వర్గ నాయకత్వంలో విప్లవం సాధించడం ద్వారా దోపిడీ లేని సమసమాజాన్ని లెనిన్ స్థాపించాడన్నారు. కార్మికులకు రైతంగానికి మహిళలకు సర్వహక్కులు కల్పించారని లెనిన్ స్ఫూర్తితో భారతదేశంలోనూ దోపిడీ పీడనలేని సమ సమాజం స్థాపించడం కోసం కార్మికులందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం పోరాటాలు నిర్వహించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. కార్మికులందరికీ కనీస వేతనాలు ఉద్యోగ భద్రత, పెన్షన్, ఇన్సూరెన్స్ పీఎఫ్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాల కోసం పోరాడాలని కార్మికవర్గ హక్కుల సాధన కోసం పోరాటం చేయడమే లెనిన్‌కు మనం ఇచ్చే నివాళులని, భారతదేశ కార్మిక వర్గం ప్రభుత్వాల ప్రజా కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, జిల్లా కమిటీ సభ్యులు సురేందర్, పండుగ పొచ్చన్న, అగ్గిమల్ల స్వామి, నాయకులు దశాంత్, దత్తు కిరణ్, వినీత్ పాల్గొన్నారు.


సీఐటీయూ ఆధ్వర్యంలో..

సమస్యలపై నిరంతర పోరాటం

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్



నవతెలంగాణ-కడెం

అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికి సీఐటీయూ నిరంతరం పోరాడుతుందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. ఆదివారం కడెం సెక్టర్‌లో అంగన్‌వాడీ టీచర్స్ టీఎన్జీవోస్ నుంచి సీఐటీయూ సంఘంలో 34 మంది చేరారు. వీరికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కండువా కప్పి ఆహ్వానించారు. సీఐటీయూలో చేరిన సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ గంగామణి మాట్లాడుతూ అంగన్‌వాడీ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సీఐటీయూ సంఘంతో పనిచేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని, తెలియజేశారు. ఇప్పటికే గత 24 రోజుల నుంచి సమ్మె చేసి అంగన్‌వాడీ టీచర్లు, మినీ టీచర్స్, మెన్ టీచర్స్ అప్ గ్రేడ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ కడెం సెక్టర్ రామ, హరిప్రియ, గంగ, కర్ల, జ్యోతి, సుమలత, అరుణ, గంగవ్వ, సుగుణ, రేఖ, సుజాత, సుమలత, పుష్పలత, విజయ, లక్ష్మి అరుణ, లలిత, సుమలత, బొమ్మెన, శ్రీవాణి, బరుమ, వనిత. మైస సుజాత, ఆయాలు పాల్గొన్నారు.

28న పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

- టీపీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పూసం సచిన్



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఈనెల 28న మావల పరిధిలోని నలంద జూనియర్ కళాశాలలో టీపీవీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పదో తరగతి టాలెంట్ టెస్ట్‌ను విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ టీపీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పూసం సచిన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో మోడల్ పరీక్షకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనుభవం కలిగిన ఉస్మానియా ప్రొఫెసర్స్, మేధావులతో 100 మార్కుల బిట్ పత్రం తయారు చేయించి, రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 28న మోడల్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు వార్షిక పరీక్షల పట్ల భయం పోగొట్టడం, వారిలో మరింత నైపుణ్యం పెంచేందుకు పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. పదో తరగతి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆత్రం తనుష్, ఉపాధ్యక్షులు ఆడ అర్జున్, నాయకులు మోహన్, దేవరావు పాల్గొన్నారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న ఫిజిక్స్, కెమిస్ట్రీ, అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా. అచ్చి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు పీజీ సంబంధిత సబ్జెక్టులో కనీసం 55శాతం మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిగి ఉన్నా అర్హులేనని పేర్కొన్నారు. నెట్ సెట్, పీహెచ్‌డీ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు. బోధనా అనుభవం ఉన్న అభ్యర్థులు సంబంధిత ధృవపత్రం సమర్పిస్తే వెయిటేజీ ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు సంబంధిత ధృవపత్రాలతో 25వ తేదీ గురువారంలోగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్ ఆదిలాబాద్‌లో దరఖాస్తులు సమర్పించి, అదే కళాశాలలో 27వ తేదీ శనివారం జరిగే డెమోకు హాజరు కావాలని ససూచించారు. పూర్తి వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్ ఆదిలాబాద్‌లో సంప్రదించాలని కోరారు.

బాధితునికి పరామర్శ

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి ఇటీవల నోటికీ సంబందించిన సర్జరీ చేసుకొని చికిత్స పొందుతున్నారు. ఆదివారం విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు బాధితుడిని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితుడిని పరామర్శించిన వారిలో నాయకులు వొద్నలా రాజేశ్వర్, ఈటెల శ్రీనివాస్, అట్ల రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజేశ్వర్, నగేష్, రవి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్ విఫలం

నవతెలంగాణ-బేల

పిట్‌గావ్ గ్రామ సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్ విఫలమైందని, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పిట్‌గావ్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యువజన కాంగ్రెస్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని నెలకొన్న సమస్యలను స్థానిక ప్రజలతో పాటు గ్రామ సర్పంచ్ సీతారామ్‌ను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాందాస్ నాక్లే, సామ రూపేష్‌రెడ్డి, గావాండే ఘన శ్యామ్, రూప్‌రావు, భోక్రె శంకర్, గోడే అవినాష్, విలాస్ పటేల్, కన్య రాజు, సుమిత్, గ్రామస్తులు ఉన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న పట్టణంలోని యాదవ సంఘ భవనంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, సామాజిక సంఘాలు, ట్రేడ్ యూనియన్లు, విద్యార్థి, యువజన, మహిళా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదిలాబాద్ నుండి ఆర్మూర్ వరకు రైల్వే లైన్ మంజూరు చేయాలనీ, సీసీఐ పరిశ్రమను తెరిపించాలని, విమానశ్రయం నిర్మించాలని, అందుకోసం పార్లమెంట్ మార్చ్ బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని కోరారు. భవిష్యత్తు పోరాట రూపకల్పన చేయడం కోసం ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజకీయ నాయకులు సంఘాల బాధ్యులు సమావేశానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఎమ్మెల్యేను కలిసిన గంగపుత్ర సంఘ నాయకులు

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని పార్‌పెల్లి గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘ నాయకులు ఆదివారం నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు గంగపుత్ర సంఘ నాయకులు మెంగు అనిల్ తెలిపారు. ఎలాంటి సమస్య ఉన్న వెంటనే సమాచారం అందించాలని అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

- 2016 ఆర్‌పీడబ్ల్యూడీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి
- వికలాంగుల పెన్షన్స్ పంపిణీలో నిర్లక్ష్యం చేస్తున్న బీపీఎంలపై చర్య తీసుకోవాలి
- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య



నవతెలంగాణ-నిర్మల్

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య, జిల్లా అధ్యక్షులు ఎండీ ఫసియొద్దీన్ అన్నారు. ఆదివారం సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని ప్రజాసంఘాల భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 2016 ఆర్‌పీడబ్ల్యూడీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. వికలాంగుల పెన్షన్స్ పంపిణీలో నిర్లక్ష్యం చేస్తున్న బీపీఎంలపై చర్య తీసుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆసరా పెన్షన్ల పంపిణీలో జిల్లాలో బీపీఎంలు వికలాంగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. 2016 ఆర్‌పీడబ్ల్యుడీ చట్టం ప్రకారం ప్రభుత్వ శాఖల అధికారులు, వికలాంగుల సంఘాలతో కోఆర్డినేషన్ కమిటీ వేయాలని కోరారు. ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలని సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఉన్న వాటిని ఎందుకు అమలు చేయడం లేదన్నారు. వెంటనే వికలాంగులకు అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 2016 చట్టం గుర్తించిన 21రకాల వైకల్యాలకు ధృవీకరణ పత్రాలు జారీ చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో, షాపింగ్ కంప్లెక్స్‌ల్లో ర్యాంపులు నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు తొడసం శంభు, జిల్లా నాయకులు ముంతాజ్ బేగం, రాజేశ్వర్, సత్యనారాయణ, జయవంత్‌రావు రాథోడ్, రాజేష్, గోపి నాయక్, దుర్గాదాస్, సుజాత, కిషన్, వెంకటేష్, లక్ష్మి, రత్నాకర్, జయంత్ రావులతో పాటు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల నాటక ప్రదర్శన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రగతి పాఠశాలలో రామమందిర ప్రాణప్రతిష్టపన సందర్భంగా ఆదివారం రామాయణం ఇతి వృత్తంపై విద్యార్థులు నాటక ప్రదర్శనలు ఇచ్చారు. రెండు రోజుల పాటు పలు కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించనున్నారు. తొలిరోజు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వకుళాభరణం ఆదినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వేదావ్యాస్ లు పాల్గొన్నారు. ముందుగా రాముని చిత్రపటానికి పూజలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం రామ నామాన్ని స్మరించారు. ఈ సందర్భంగా రాముని జన్మం, రామాయణంపై చిన్నారులు ప్రదర్శించిన నాటిక ఆకట్టుకుంది. హిందువుల 500 ఏండ్ల కల అయోధ్య రామ మందిర నిర్మాణం సాకారమైందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గాజర్ల స్వామి, ప్రిన్సిపల్ రూప, శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
సోమవారం | జనవరి 22, 2024 | www.navatelangana.com

జంగు బాయి ఉత్సవాలను విజవంతం చేయాలి

నవతెలంగాణ-కెరమెరి



జంగమయ్య ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మెన్ మరప బాజీరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జంగుబాయి ఉత్సవాలకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించి, ఎంపీపీకి ఆహ్వాన పతనాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 25న మహా పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 23న మంత్రి సీతక్క హాజరవుతారని, ఉత్సవాలు నెల రోజుల పాటు జరుగుతాయన్నారు. మొక్కులు తీర్చుకోవడానికి తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రాల నుంచి ఆదివాసీ, గిరిజనులు తరలి రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయి సిడాం జంగు, కుర్సెంగా దుందేరావు,సేడ్మకి తుకారాం, భీంరావ్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్



కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు అన్నారు. మండలంలోని సార్సాల గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన వికసిత భారంం కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో అవసరం ఉన్న చోట సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్ నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, ఓబీసీ మోర్చ కార్యవర్గ సభ్యులు గోళం వెంకటేష్, పుల్ల అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లాలో న్యాయ సేవలు విస్తృతం చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా ఆవిర్భావం తర్వాత జిల్లా కోర్టుగా మారిందని అయితే మరిన్ని న్యాయ సేవలు విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ బాబు అన్నారు. హైకోర్టు న్యాయమూర్తి నందకు బార్ కౌన్సిల్ మెంబర్ భార్గవ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జిల్లా కోర్టు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అయితే కోర్టు ఆవిర్భావం జరిగి సంవత్సరం అయినప్పటికీ జిల్లా స్థాయిలో ఉండాల్సిన కోర్టులు ఆవిర్భావం జరగలేదన్నారు. జిల్లాలో గిరిజనులు ఎక్కువగా ఉన్నారని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదుకు సంబంధించి విచారణకు సంబంధించి కోర్టు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కోర్టు, వినియోగదారుల ఫోరం కోర్టు, సిర్పూర్‌లో అడిషనల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఏర్పాటు చేయాలన్నారు. ఆసిఫాబాద్ కోర్టులో ఏడీజే జడ్జిని కేటాయించాలన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో ఏడు ఎకరాల స్థలం ఉందని, న్యాయస్థానాల సముదాయాల భవనాన్ని వెంటనే మంజూరు చేసి ప్రారంభించాలని కోరారు. అంశాలపై హైకోర్టు న్యాయమూర్తి సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు హరీష్, రాపర్తి రవీందర్, చంద్రకుమార్, మంతెన రామకృష్ణ జాదవ్, గణేష్ పాల్గొన్నారు.

నేడు వాంకిడి బంద్

నవతెలంగాణ-వాంకిడి

అయోధ్యలో జరిగే శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని స్వచ్ఛంగా బంద్ పాటిస్తున్నారు. శివాలయం నుండి ఉదయం 8.30 గంటలకు శాంతియుత ర్యాలీ నిర్వహించినంతరం శివాలయంలో అన్నదాన కార్యక్రమంతో పాటు భజన కీర్తనలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్ తెలిపారు. బంద్‌కు అన్ని వ్యాపార సముదాయాల యజమానులు సహకరించి ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

హైకోర్టు న్యాయమూర్తి దంపతులకు అక్షంతల అందజేత



నవతెలంగాణ-ఆసిఫాబాద్

హైదరాబాద్‌లోని హైకోర్టు న్యాయమూర్తి నంద, రిటైర్డ్ జస్టిస్ మాధవరావు దంపతులకు వారి నివాసంలో బీసీ యువజన సంక్షేమ సంఘం నాయకులు ఆవిడపు ప్రణయ్ రాములోరి అక్షంతలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు న్యాయమూర్తి కలవడం సంతోషంగా ఉందని, అయోధ్య రామాలయం ప్రారంభోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ బాబు పాల్గొన్నారు.

పేద ప్రజల గొంతుక నవతెలంగాణ పత్రిక

నవతెలంగాణ-జైనూర్

పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే పత్రిక నవతెలంగాణ అని సీఐ మల్లేష్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని సీఐ కార్యాలయంలో ఎస్సై సందీప్‌కుమార్‌తో కలిసి నవతెలంగాణ 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవతెలంగాణ పత్రిక నిరంతరం పేద ప్రజల సమస్యలు వెలికితీయడంలో ఎంతో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పత్రికలో ఎల్లప్పుడు ప్రజల పక్షాన నిరంతరం పోరాడే పత్రికని గుర్తు చేశారు.

నేడు అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-జైనూర్

అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వీక్షించేందుకు విచ్చేస్తున్న వివిధ గ్రామ పంచాయతీల భక్తులకు సోమవారం అన్నదానం ఏర్పాటు చేశామని లింగాపూర్ హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రాథోడ్ భీంరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుండి లింగాపూర్ మండలకేంద్రంలో భారీ ర్యాలీ ఉంటుందని, అతిథిగా సినీనటుడు, వ్యాపారవేత్త అభినవ్ సర్దార్ వస్తారన్నారు.

అయోధ్యకు చేరుకున్న యువకులు

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని వేణునగర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు కాళ్లే భీమేశ్వర్ జాదవ్, రాజేష్ రామని భక్తిని చాటుతూ డిసెంబర్ 29న అయోధ్యకు సైకిల్ యాత్ర చేపట్టారు. ఆదివారం అయోధ్యకు చేరుకొని పూజలు చేశారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా తమ పిల్లలు ఇంటికి చేరుకోవాలని తల్లిదండ్రులు దేవున్ని ప్రార్థిస్తున్నారు. చిన్న వయస్సులో సైకిల్ యాత్రగా ఉట్నూర్ నుండి అయోధ్యకి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు.

గ్రామాలకు చేరిన అయోధ్య అక్షింతలు

నవతెలంగాణ-నార్నూర్

అయోధ్యలో నిర్వహించే రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా అయోధ్య నుంచి తీసుకొచ్చిన రాములోరి అక్షింతలు ఆయా గ్రామాలకు చేరాయి. ఆదివారం తాడిహత్నూర్ గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో పూజారి వద్ద నుండి జామడ, గంగాపూర్ గ్రామస్తులు అయోధ్య నుంచి తీసుకొచ్చిన రాములోరి అక్షింతలు పాదయాత్రతో తీసుకెళ్ళారు. అనంతరం గ్రామాల్లోని విధుల్లో శోభాయాత్రలు నిర్వహిస్తు అక్షింతలను ప్రజలకు అందించారు.

నెత్తురోడుతున్న నేషనల్ హైవే

- నిత్యం ప్రమాదాలు జరుగుతున్న వైనం
- హైవే నిర్మాణంపై అధికారుల పట్టింపు లేని తనం



ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన తల్లి, కొడుకు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మంచిర్యాల నుండి చంద్రపూర్ వరకు నూతనంగా నిర్మిస్తున్న హైవే ప్రమాదాలతో నెత్తురోడుతోంది. తాజాగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్ర సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తల్లి, కొడుకులు దుర్మరణం చెందారు. నేషనల్ హైవే గోదావరిఖని ఎక్స్ రోడ్డు నుండి జిల్లాలోని తెలంగాణ సరిహద్దు వరకు రెండు విడతలుగా విభజించి నిర్మాణం చేస్తున్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే 90శాతం నిర్మాణం పూర్తికాగా, మరో 10 శాతం వరకు కొనసాగుతోంది. అయితే నిర్మాణ సమయంలోనే ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయి. గత శుక్రవారం తాండూర్ సమీపంలో రెండు వేర్వేరు ప్రమాదాలు జరగక ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. శనివారం సాలెగూడ వద్ద ప్రమాదంలో ఇద్దరు మరణించగా తాజాగా ఆసిఫాబాద్‌లో జరిగిన ప్రమాదంలో ఇద్దరు చనిపోయారు. ఇలా ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయి.

హైవే అధికారుల పట్టింపు లేని తనం

ఆసిఫాబాద్ పట్టణంలోకి ప్రవేశించే ప్రాంతంలో హైవే అధికారులు ఇచ్చిన దారి ప్రస్తుతం ప్రమాద కూపంగా మారిందని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదు. రహదారి నిర్మాణం చివరి దశకు చేరుకోగా ఇప్పటికే ఆసిఫాబాద్ లోపలికి వచ్చే తర్వాత తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో గుండి వైపు వెళ్లే రహదారి వెడల్పు చేసి పట్టణం నుండి హైవే వెళ్లడానికి ఆ రహదారి నుండి ఏర్పాటు చేయడానికి హైవే అధికారులు ప్రయత్నించారు. అయితే కొంతమంది స్థానికులు ప్రతినిధులతో అధికారులపై ఒత్తిడి తీసుకురావడంతో పాత రహదారిని అనుకూలంగా చేశారు. అయితే హైవే అధికారుల ముందు చూపులేమి కారణంగా తరచూ ప్రమాదాలు జరగడంపై జిల్లా వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

పద్మశాలి సమాజ అభివృద్ధి కృషి : ఎంపీ

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్



ఎంపీ చేతుల మీదుగా విరాళం అందిస్తున్న పద్మశాలి దాత గణేష్

పద్మశాలి సమాజ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆదర్శనగర్‌లో ఎంపీ నిధులు రూ. ఐదు లక్షలతో భవన నిర్మాణ పనులను సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ మాట్లాడుతూ పద్మశాలీల సమష్టి కృషి ఫలితంగా కావల్సిన వనరులను ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు. అగ్గిపెట్టెలో చీరలు నేసి, రాజులను మెప్పించిన చరిత్ర పద్మశాలీలకు ఉందన్నారు. పద్మశాలి సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అవదూత గణేష్ కుమార్ తన తండ్రి అవదూత బాపూజీ జ్ఞాపకార్థం రూ. 1,01,116 భవన నిర్మాణానికి విరాళం అందజేశారు. పద్మశాలీలు సంఘ అభివృద్ధికి ఐక్యంగా ఉండాలని ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, ఆదర్శనగర్ పద్మశాలి భవన అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గడదాసు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి వనమాల వినోద్ కుమార్, కోశాధికారి వనమాల వినయ్ కుమార్, సహాయ కార్యదర్శి జంజిరాల సాయిక్రిష్ణ, నాయకులు సింధం శ్రీనివాస్, కొంగ సత్యనారాయణ పాల్గొన్నారు.

తరగతి గదిలోనే దేశ నిర్మాణం : ఎమ్మెల్యే బొజ్జు



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయురాళ్లు

నవతెలంగాణ-ఉట్నూర్

తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణమవుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం మండలంలోని లక్కారం గ్రామపంచాయతీ పరిధిలో జెడ్పీఎస్ఎస్ పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించారు. ముందుగా పాఠశాల ఆవరణలో జిల్లా విద్యాధికారి ప్రణితతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యేకు శాలువతో సన్మానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. ఎటువంటి కష్టమొచ్చిన చదువును మధ్యలో ఆపకూడదని, కష్టపడితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ప్రయివేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామన్నారు. ప్రభుత్వ సంస్థలను కాపాడి, వాటిపై నమ్మకం కలిగేలా కృషి చేయాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఉపాధ్యాయులు కూడా వారి బాధ్యతలు గుర్తించి వెనకబడిన విద్యార్థులపై శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-సిర్పూర్(టి)



పేదరిక నిర్మూలనకు ఈ నెల 27 నుండి ఏప్రిల్ 25వ తేదీ వరకు సాగే మహా పాదయాత్ర 12 వేల కిలోమీటర్లు నిర్వహిస్తున్నట్టు పీఎస్‌టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రగిరి సుదర్శన్ అన్నారు. ఆదివారం పాదయాత్రకు సంబంధించిన అనుమతి కోసం ఎస్సై దీకొండ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతుందే తప్పా తక్కడంలేదని, యువత పనుల నిమిత్తం పట్టణాలకు వలసపోవడం ఇలాంటి కూలి వలసల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద వర్గాల పిల్లలు ఉన్నత చదువులకు దూరమవుతున్నారన్నారు. సిర్పూర్ మండలకేంద్రం నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహిస్తూ ఏప్రిల్ 25వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని, రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు.మానవతా వాదుల ప్రతి ఒక్కరు ఈ మహా పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

జంగుబాయి ఉత్సవాలను విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

నవ తెలంగాణ-ఉట్నూర్

ఆసిఫాబాద్ జిల్లా కెరామెరి మండలంలోని కోట పరందోలి జంగుబాయి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలను విజయవంతం చేయాలనీ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో జంగుబాయి ఉత్సవాల గోడ పత్రాలను కమిటీ సభ్యులతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 25న జంగుబాయి దేవస్థానంలో మహాపూజ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 8 వరకు ఉత్సవాలకు ఆదివాసీలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జంగుబాయి దేవస్థానం కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

వికసిత భారత్ సంకల్ప యాత్ర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఉట్నూర్

పట్టణంలోని గ్రామపంచాయతిలో ఆదివారం వికసిత్ భరత్ సంకల్ప యాత్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోది ప్రవేశపెట్టిన పథకాలు నేరుగా ప్రజలకు అందాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండారి రమేష్ అన్నారు. పథకాలను తెలుసుకుంటు వాటిని ద్వారా లబ్దిపొందాలన్నారు. అభివృద్ధినీ డిజిటల్ వ్యాన్‌లో ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా వీక్షించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు అవుతున్న సంక్షేమ పథకాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బింగి వెంకటేష్, తన్నీరు సతీష్, గోపి, కలేరి రవి, చందర్, లక్ష్మణ్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

వన్యప్రాణుల రక్షణతో జీవవైవిధ్యం సాధ్యం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

వన్యప్రాణుల రక్షణతో జీవవైవిధ్య సాధ్యమవుతుందని, ప్రజలు తమకు సహకరించాలని జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ అన్నారు. వాంకిడి మండలం సర్కేపల్లి గ్రామంలో పులిదాడిలో మరణించిన పశువుల యజమానులకు నష్టపరిహారానికి సంబంధించిన చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల రక్షణతో పాటు వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. అయితే ఇది అధికారులతో మాత్రమే సాధ్యమయ్యే పని కాదని ప్రజలు భాగస్వాములు అయినప్పుడే విజయం సాధ్యమవుతుందన్నారు. వన్యప్రాణులతో రైతుల పశువులకు నష్టం జరిగితే అటవీ శాఖ నుండి ఆ నష్టపరిహారాన్ని చెల్లించడం జరుగుతుందన్నారు. వన్యప్రాణులకు సంబంధించిన సమాచారం తెలిస్తే తమకు అందజేయాలన్నారు. వాటిని వేటాడకూడదని, పులి సంరక్షణ కోసం ప్రభుత్వ సూచనల మేరకు పని చేయాల్సి ఉంటుందన్నారు. దాని నివాసానికి ఇబ్బందులు కలిగించకూడదని తెలిపారు. అనంతరం పాఠశాల పిల్లలకు స్కూల్ బ్యాగ్స్, పెన్నులు, పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్సై సాగర్, ఎంపీపీ విమల భాయి, ఎఫ్ఆర్ఓ అప్పలకొండ, సర్పంచ్ నీలాబాయి, ఎలక్ట్రికల్ ఏఈ మనోహర్, గ్రామ పటేల్ జగన్నాథం, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఉచిత కంటి అద్దాలు పంపిణీ

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని కొత్తగూడం గ్రామపంచాయితీ కొలంగుడా గ్రామంలో ఆర్‌పీజీ ఫౌండేషన్, సందని ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెడికల్ క్యాంపులో ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాహుల్, రోషన్ రావు, తాల్లపల్లి తిరుమలేష్ పాల్గొన్నారు.

బెజ్జూరులో ఆలయాల శుద్ధి



నవతెలంగాణ-బెజ్జూరు

మండలకేంద్రంలోని రంగనాయక దేవాలయం ప్రాంగణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శివాలయం, రంగనాయక స్వామి ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయాలు ఆలయ కమిటీ తంగడపల్లి మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం శుద్ధి చేశారు. శ్రీ అయోధ్య రామ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ఆలయాలను శుద్ధి చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రదాన్ సంఘం అధ్యక్షుడిగా కేశవ్

నవతెలంగాణ-ఉట్నూర్

ఆదివాసీ పురోహిత్ ప్రధాన్ సమాజ్ సంఘం మండల నూతన అధ్యక్షుడిగా మెస్రం కేశవ్ రావును ఎన్నుకున్నారు. ఆదివారం లింగోజితండా ఎక్స్ రోడ్డు గ్రామంలోని డివిజన్ భావనంలో ఆదివాసీ ప్రధాన్ సంఘం డివిషన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. మండల అధ్యక్షులుగా మెస్రం కేశవ్ రావ్‌ను ఏకగ్రీవంగా ఏనుకున్నారు. సమాజ్ అభివృద్ధి కోసం పని చేస్తానని తెలిపారు. ఇందులో డివిషన్ అధ్యక్షులు గెడం నిరంజన్, ప్రధాన కార్యదర్శి ఆత్రం నారాయణ, కమిటీ సభ్యులు, సంఘం పెద్దలు మేస్రం శేష్ నారాయణ, సిడాం భీంరావ్, కొట్నాక్ శంకర్ మహారాజ్, మడావి బాలాజీ, ఆత్రం వెంకటేష్, పెందూర్ సంతోష్, మరప భీంరావ్, కొట్నాక్ శ్యామ్, గేడం మహేష్, ఆత్రం శేషు, సిడాం నిరంజన్, కుర్సెంగా నాందేవ్, మేస్రం నాగోరావ్, గేడం అర్జున్, మెస్రం శ్రీకాంత్, ఆత్రం రమేష్ పాల్గొన్నారు.

ప్రవేశాల దరఖాస్తు గడువు పెంపు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2024-25 సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు ఈనెల 23 వరకు దరఖాస్తు గడువు పెంచినట్లు ఆసిఫాబాద్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల ప్రిన్సిపాల్ ఊటూరి శ్రీనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఆన్‌లైన్‌లో రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉంటుందని పేర్కొన్నారు.

క్రీడలపై యువత ఆసక్తి చూపాలి

నవతెలంగాణ-నార్నూర్

గ్రామీణ ప్రాంత యువత క్రీడలపై ఆసక్తి చూపాలని గిరిజన నాయకులు సంజీవ్ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని చోర్గావ్‌లో మూర్తి రాములు క్రికెట్ టోర్నమెంట్‌ను మూర్తి రాములు దేవాలయం పీఠాధిపతి శ్రీరామ్ మహారాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలపై యువత ఆసక్తి చూపాలని, ఆటల్లో గెలుపు ఓటములను సహజమని సమానంగా తీసుకోవాలన్నారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి తనవంతుగా రూ.5వేల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఆటల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్లేయర్‌కి రూ.వెయ్యి చొప్పున బహుమతి అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రమేష్ నాయక్, నేర్చొడ్ లాటియా, షేర్‌సింగ్, అర్జున్ లాటియా, రాజేష్ నాయక్, ఉత్తం నాయక్, సుంగాపూర్ సర్పంచ్ జిజాబాయి, ప్రేమ్ సింగ్ పాల్గొన్నారు.

జంగుబాయి ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కెరమెరి మండలంలోని కోటపరందోలి గ్రామంలో జంగుబాయి దేవస్థానంలో జరిగే పూజ కార్యక్రమానికి నిర్వాణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు ఆహ్వాన పత్రం అందజేశారు. ఉత్సవాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగలు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మెన్ జాకు, బాజీరావు, దౌలత్ రావు, కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బాదిత కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీ చైర్మెన్

నవతెలంగాణ-బెజ్జూరు

మాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ కుటుంబాన్ని జిల్లా పరిషత్ చైర్మెన్ కోనేరు కృష్ణారావు ఆదివారం పరామర్శించారు. ఇటీవల మాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ తండ్రి కొట్రంగి పోచుమేరా మరణించడంతో ఆదివారం ఆయన వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన వెంట చింతలమానెపెల్లి ఎంపీపీ డుబ్బుల నానయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు బశరత్‌ఖాన్, నాజీం, బీఆర్ఎస్ నాయకులు జెగ్గాబెడ్, నాహిర్ అలీ, సతీష్, జావిద్ అలీ, జావిద్ హుస్సేన్, పెంటయ్య పాల్గొన్నారు.